# ది లైన్

వెంటు మున్నలక్ష్మి

"అరె! మీరొచ్చేసేరే. ఇవాళ కూడా రారేమో అనుకుంటున్నాననేనింకా" అన్నాడు శర్మ ఉత్సాహంగా — పదిరోజుల తర్వాత మళ్ళీ రోజే సీటులో కనిపించిన 'లత'ని చూస్తూ.

"అబ్బే! ఇదేం బాగులేదండీ" అంది లత అలిగినట్లా ముఖం పెట్టి.

"ఏది?"

"అదే! మీరింకా అనుకుంటూ ఉండటం-నే వచ్చేశాక్కూడా..."

శర్మ గట్టిగా నవ్వేశాడు లతలో అతనికి బాగా నచ్చే విషయం ఇదే! లత చక్కగా ఉంటుంది. అంతకంటే చక్కగా, చాలాకీగా నవ్వుతూ, నవ్విస్తూ మాటాడుతుంది. ఆమె ఉన్నచోట ప్రతినిముషం నవ్వుల పువ్వులు పూయాల్సిందే!

'మనసారా హాయిగా ఒక్కసారి ఒక్క క్షణం నవ్వుకోని బ్రతుకూ ఒక బ్రతుకేనా' అనిపిస్తుందామెను చూస్తుంటే! దాదాపు ఆమె మాటల్లో వ్యక్తమయ్యే భావం కూడా ఇదే! కొన్ని కొన్ని విషయాల మీద ఆమె చేసే 'కామెంట్' చాలా చిత్రంగా ఉంటుంది.

"పరమ సీరియస్ ముఖాలతో చివరికి మన వేదాంతులంతా తేల్చిందేవిటంటారూ. జీవితాన్ని తామరాకు మీది నీటిబొట్టులా గడపమనేగా! అదెలాగో వివరూ చెప్పలేదు గాని, నన్నడిగితే అంత వేదాంతానికీమూలం 'నవ్వు'లోనే ఉందన్రా — అని చెప్పేద్దును. అవును మరి! హాయిగా నవ్వుకోగలిగినవాడికే కదండీ, జీవితం-తేలిగ్గా, సునాయాసంగా, నీటిబొట్టులా ఉండేది. ఆ శక్తి ఒక్క — 'నవ్వు'లో మాత్రమే ఉంది సుమండీ! ఆ నవ్వేశక్తిని నిలుపుకోలేని వాడికీ, తెలుసుకోలేని వాడికీ బ్రతుకు ఒక బరువులానో, బండరాయిగానో ఉంటుంది కాని నీటిబొట్టులానో, బుడగ్గానో ఎలా ఉంటుందండీ? వింతసేపూ ఏవేవేవిటో చెబుతారు గాని, ఇంత చిన్న విషయాన్ని ఈ వేదాంతులంతా ఇంకెపుడు గుర్తిస్తారండి బాబూ" అంటుంది లత అప్పుడప్పుడూ.

ఇలా అని ఆమె ఎక్కువగా శర్మతోనే అంటుంది. అందుక్కారణమూ లేకపోలేదు మరి! ఈ మాటలని శర్మ కొంచెం ఉడుక్కుంటాడు. శర్మకి 'ఫిలాసఫీ' అంటే ఇష్టం. అతనికి మన సనాతన సాంప్రదాయాల పట్లా, ఆచార వ్యవహారాల పట్లా భక్తి గౌరవా లున్నాయి. అవన్నీ అతను పాయినప్పి పాటిస్తుంటాడు కూడా. ఈ రకమైన విషయాల్లో ఇద్దరికీ— ఒకరు తూర్పంటే, మరొకరు పడమర అన్నంత దూరముంది. అయినా అతనికి లతంటే మనస్సులో చిత్రంగా అమితమైన 'ఇష్టత' యేర్పడింది. అంతకంటే చిత్రం ఏవిటంటే లత వివాహిత. ఆమెకు ఇద్దరు పిల్లలు కూడాను. ఈ విషయం అందరిలాగే శర్మకీ తెలుసు. అయినా అతనికి లతపట్ల కలిగే ఆసక్తి, ఆకర్షణా తగ్గటం లేదు. రోజులు గడిచేకొద్దీ— లతతో పరిచయం స్నేహంగా పెరుగుతున్న కొద్దీ— ఆమె స్వభావం, ప్రవర్తనా, మాట తీరు— అన్నీ ఇంకా ఇంకా అతనిలో ఆమె పట్ల ఆరాధనని పెంచుతున్నాయి. లతను అలా చూస్తున్నకొద్దీ అతనికి— తనక్కావలసిన వ్యక్తి ఈమె అనుకుంటాడు. ఇలా అనుకోవటం వల్ల జరిగేదీ, ఒరిగేదీ ఏమీ లేదని అతని మనస్సు చెపుతూనే ఉంటుంది మరోవైపు. అసలు లత పట్ల తనలో వస్తున్న ఈ రకమైన మార్పుకి తనే విస్తుపోతూ, మనస్సెంత చిత్రమైంది అనుకుంటాడు. కాని అప్రయత్నంగానే అతని మనస్సూ, ఆలోచనలూ నిరంతరం లత చుట్టే తిరుగుతున్నాయన్నది నిజం. ఇందులోంచి తానుగా బయట పడలేక పోతున్నాడతను.

శర్మ తన సీటులో కూర్చుంటూ లత వేపు చూసాడు వారం రోజులుగా పేరుకు పోయిన వర్క్ చేసుకోవటంలో మునిగి పోయిందామె. శర్మకు లతతో ఇంకా




దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17.

సైకో – సెక్సో – థెరపి
సంతానమునకు, గర్భనిరోధమునకు, సుఖ వ్యాధులు, బహిస్టు వ్యాధుల నివారణకు, వక్షోజ సౌందర్యంకొరకు, ఒడ్డుకు బిడ్డకు మధ్య ఎడం, అంగం చిన్నదైనచో, నరముల బలహీనత పోగొట్టి వీర్య వృద్ధికి, వృద్ధాప్యములో యవ్వనశక్తి పొందుటకు, ధాతు పుష్టికి, ఇంకా అనేక అంతరంగిక సమస్యల పరిష్కారమునకు సంప్రదించండి.
డా॥ వై. వి. యస్. మోహనరావు,
10-19-28, దుర్గగుడి టర్నింగ్, బ్రాహ్మణవీధి,
విజయవాడ—520001.

నేర్చుకోండి 6 నెలలలో
RADIO TV & TAPE RECORDERS
REFRIGERATORS
AIRCONDITIONERS &
SCOOTERS & AUTOS 14 వారములలో
రిపేరు మరియు సర్వీసింగ్. మంచి ఆదాయం సంపాదించండి.
సైన్సు విజ్ఞానం అనవసరం.
వివరములకు వ్రాయండి లేదా సంప్రదించండి. 23 July '79
dc Datamatics corporation
Liberty Bldgs., Bashirbagh, Hyd. 29.

మీ జుట్టుని
నల్లగా
యౌవ్వనంగా
ఉంచండి



వసమోల్ జుట్టు నల్లబరచేది.
వసమోల్ మీ జుట్టు రంగుని సహజస్థితికి తెస్తుంది—ప్రతి ఒక్క వెంట్రుకని గాఢమైన నలుపు రంగుకి మార్చుతుంది.
వసమోల్ జుట్టుని మృదువుగా, సహజంగా నలుపు రంగుకి మారుస్తుంది.



వసమోల్
హెయిర్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్
పోస్టు బాక్సు 1191, బొంబాయి-400 001
national 118 TEL.

# డి ట్రైన్

ఏవేవో మాట్లాడాలని ఉన్నా, తప్పదు కనుక తనూ తన పని చూసుకోవడం మొదలెట్టాడు.

మధ్యాహ్నం లంచ్ అవర్‌లో దాదాపుగా అంతా కాంటీన్‌కి వెళటంతో, చాలా వరకూ ఆఫీసంతా ఖాళీ అయిపోయింది. పని కొంచెం వత్తిడిగా ఉండటంతో, లత కాసేపు విశ్రాంతిగా సీటులోనే ఉండిపోయింది. శర్మ తనే ఇద్దరికోసమూ రెండు కాఫీ ఆర్డర్‌చేసి, లత కొంచెం దగ్గరగా కుర్చీ జరుపు క్కూర్చుని అప్పు డడిగాడు. ''ఇప్పుడు చెప్పండి. ఏవిటి ఒక్కసారిగా చెప్పావెయ్యకుండా మాయమై పోయారు.''

''ఏదండీ. అవశల ముంచుకొచ్చిన కారణాలు మరి చెప్పా చెయ్యకండా ప్రత్యక్ష మయ్యాయయ్యె. లేకుంటే మీకు చెప్పే మాయమవు నామనుకున్నా' కుదిరి చావలా. ఏం చైను చెప్పండి'' అంది లత నవ్వుతూ.

శర్మ కొద్దిగా నవ్వి ''అంతే లెండి! మీ కంతా నవ్వుగానే ఉంటుంది'' అని, లత ముఖంలోకి చూస్తూ కూర్చున్నాడు. లత చప్పన సంజాయిషీగా ''ఛ! అదేం కాదండీ, నిజంగానే ఆ రోజు నే వెళ్ళేసరికి పాపకి నాలుగు రోజులుగా ఉన్న జ్వరం యింకా ఎక్కువైంది. ఆదిగాని అలా విషజ్వరంలోకి దింపుతుందేమోనన్న సూచనగా డాక్టరు అనగానే; ఆ భయంతో ఒక్కసారే పది రోజులు లీవ్ పెట్టేశాను. ఆయమ్మ ఉందనుకోండి. అయినా ఆమె ఒక్కతిమీదా అలావదిలి రాలేక, నేనే దగ్గరుండి జాగ్రత్తగా చూస్తే, ఇదిగో ఇవ్వాళ కాస్త లేచి నవ్వుముఖంతో ఆడుతోంది. హమ్మయ్య! అనుకొని శెలవు ఇంకా రెండ్రోజులున్నా ఇవాళే వచ్చేసా.'' అంది శర్మవేపు చూస్తూ.

శర్మ ఈ మాటలన్నీ విన్నట్టు కనిపించ లేదామెకి. ఇంకా అలాగే మౌనంగా, ఏదే కంగా లత ముఖంలోకి చూస్తూ కూర్చున్నా డతను. శర్మ చూపుల్లో — ఈ నిముషం పోతే మళ్ళీ రాదేమో అన్నంతగా తపన, దీక్ష వ్యక్తమవుతున్నాయి. శర్మ కళ్ళలోకి పరిశీలనగా చూసింది లత. ఎప్పుడూ లేనిది, ఎందుకోగాని ఆ కళ్ళలో అవ్యక్తమయిన బాధ, దిగులు కనిపిస్తున్నాయి. ఎప్పుడూ ఆత్మీయంగా, ఆరాధనగా చూసే ఆ కళ్ళలో

ఇటువంటి మార్పుని చూసి లత కలవర పడింది. శర్మ కళ్లలో ఓ విధమయిన ఆకర్షణ ఉంది. చక్కటి సంస్కారం ప్రతి ఫలించే ఆ అందమైన కళ్లంటే ఆమెకెంతో ఇష్టం. 'కళ్లు— మనస్సుని చూపగలిగే వాకిళ్లు' అని ఎవరన్నారోగాని, శర్మ విషయంలో ఆ మాటెంత నిజం. అతని మనస్సూ, దానిలోని భావాలు అనుక్షణం ఆ విశాలమయిన కళ్లలో ఎప్పుడూ ఎంతో చక్కగా ప్రతిబింబిస్తాయో— అనుకుం టుంది లత. ఆఫీసులో ఆమె అందరితోనూ ఒక్క మాదిరి చనువుతో, స్నేహంగా ఉన్నా, శర్మపట్ల ఆమెకి ఓ ప్రత్యేకమైన అభి మానముంది.

"ఏమిటి, అలా ఉన్నారు." మృదువుగా అడిగింది లత

"ఎలా ?"

"ఎప్పుడూ లేనిది ఎందుకోగాని బాధగా దిగులుగా..."

శర్మ ఒకసారి చూపులు తిప్పుకుని, మళ్లీ లత కళ్లలోకి చూస్తూ, "మరేమి అనుకోనంటే నాదో చిన్న రిక్వెస్టు" అన్నాడు నెమ్మదిగా.

లత ఆశ్చర్యంతో చూసింది. ఆ క్షణంలో శర్మముఖం, పసిపాపముఖంలా అమాయకంగా, జాలిగొలిపేలా ఉంది.

"చెప్పండి అసలు మీరెందుకలా అన్నారు. నా దగ్గర మీరేం అడగటానికీ అంత సంకోచం ఎందుకు" అందామె చనువుగా.

"నిజమే! కాని..." అని ఆగి మళ్లీ తనే "మీరీ ఆఫీసుకు వచ్చి దాదాపు కొద్ది మాసాలై ఉంటుంది. కాని చిత్రంగా మన మధ్య కొన్ని సంవత్సరాల పరిచయమున్నం తగా స్నేహం పెరిగింది. మన స్నేహం ఇంత గాఢమయినది, ఈ రోజు వరకూ నాకే తెలియదు. అసలీ వారం రోజులుగా మీకు దూరంగా, మిమ్మల్ని కనీసం చూడ కుండా ఉంటేకాని తెలిసిరాలేదు. సాధ్య మవునో, కాదో నాకు తెలీదు కాని, మళ్లీ మళ్లీ మన మధ్య ఇలాటి పరిస్థితి రాకూడదని — ఇదే నా రిక్వెస్టు. మీరేమయినా అనుకోండి కాని నిజం చెపుతున్నా నీ వేళ — మీరంటే నాకెంతో ఇష్టం. ప్లీజ్ లతా! మీరు నన్ను అపార్థం చేసికోవద్దు, ఇంతకంటే బాగా నా మనస్సంతా అర్థమయ్యేలా మీకెలా చెప్పను." మాట్లాడటం ఆపేసి ఓ విధమైన ఆవేశంతో అప్రయత్నంగా ముందుకొంగి లత చేతులు పట్టుకున్నాడు శర్మ.

లత కంగారుపడి, శర్మచేతుల్లోంచి తన చేతులు మృదువుగా విడిపించుకుని, "అరెరె! ఏమిటిది. మీరెందుకిలా ఫీలవుతున్నారసలు. ఒక ఆఫీసులో ఒకచోట వర్కుచేసే వాళ్లం. రోజూ మనకి రాక తప్పేదేముంది. మీరు నాకు, నేను మీకూ కనపడక మనమెక్కడి కెళ్తామండీ మీ పిచ్చిగాని." అంది అను నయంగా. అసలామెకిదంతా అయోమయంగా ఉంది. శర్మ మాటలన్నీ ఆమె ఆశ్చర్యంతో వింది.

అతనెందుకలా అవకతవకగా మాటాడు తున్నాడో అర్థం కాలేదు. కాని — ఇంకేదో చెప్పాలన్న బాధ అతనిలో ఉంది. చెప్పలేక అదిలా ఈ రకంగా — తానేం చెపుతున్నాడో తనకే తెలియని విధంగా—చెప్పాడని మాత్రం అర్థమయిందామెకి.

ఇంతలో కాఫీ వచ్చింది. ఇద్దరూ మౌనంగా కాఫీ తీసుకున్నారు.

కాసేపటికి—నెమ్మది నెమ్మదిగా, వెళ్లిన వాళ్లంతా తిరిగి రావటంతో, చుట్టూ సందడి వచ్చింది.

శర్మ లేచి తన టేబుల్ ముందుకి వెళుతూ "తెలిసో తెలియకో మీ మనస్సు నొప్పిస్తే క్షమించండి" అన్నాడు.


"ఛఛ! అవేం మాటలు. మీ మనస్సులో ఏముందో అదే చెప్పారు. అందులో తప్పే ముంది. అయినా నామీద యిష్టత ఉందన్నారు కాని అయిష్టత కాదుగా. అందుకు నిజంగా నేనెంతయినా సంతోషిం చాలి." అంది మనస్ఫూర్తిగా చూస్తూ.

శర్మ ముఖంలో వెలుగు కనిపించింది.

లత ఏదో యాంత్రికంగా పని చూస్తున్నా, ఆలోచనలన్నీ శర్మ మీదే ఉన్నాయి. గంట క్రితం జరిగినదంతా ఓ షాక్‌లా ఉందామెకు. ఒక్కసారిగా మనస్సంతా మొద్దుబారి, వెనువెంటనే ఆలోచనలు ప్రవాహంలా వచ్చాయి.

శర్మకి తనపట్ల అభిమాన ముందని తెలుసుగాని. అది ఇంతలా పెంచుకుని పిచ్చిగా ఆరాధిస్తున్నాడా తనని. ఏంచూసి ? ఏముంది తనలో ? అయ్యో! అతని హృదయపు లోతుల్లో ఎంత బాధనీ, వ్యథనీ పొందకపోతే, అతనలా బయటపడగలిగాడు. అతని అభిమానానికి చలించి పోయిందామె. మనస్సులో ఓవైపు అనిర్వచనీయమైన ఆనందం కలుగుతున్నా, మరోవైపు అమిత బాధగానూ ఉంది. ఎందుకిలా జరిగింది ? ముందు ముందు 'ఇది' ఇంకెలా పరిణమించ బోతోంది ?

అతి కొద్ది సేపటిలో అనంతమయిన ఆలోచనలు గిరగిరా తిరిగా యామెలో. ఎంతో సేపటి వరకూ ఎన్నో రకాలుగా శర్మ గురించి ఆలోచిస్తూనే ఉంది ఆమె. బాగా ఆలోచించి, చివరికి ఎలాగో ప్రశాంత పడ గలిగింది.



సాయంత్రం ఆఫీసయ్యాక విడిపోతూ లత శర్మతో అంది.

"రేపు ఆదివారమే కదూ సాయంత్రం వీలయితే మా యింటికి 'టీ'కి రావాలి మీరు. 'వీలయితే' అన్నానని తప్పించుకునే వీలు మా తం వెతక్కండి వీలు లేకున్నా చూసుకుని మరీ రావాలన్నమాట. తప్పదు."

"పిలిచి టీ పార్టీ ఇస్తామంటే ఎవరు రారండీ తప్పకుండా వస్తా. ఓపికలేకపోయినా వాహన మెక్కయినా రామంటండీ. అన్నట్టు నాదో చిన్న అనుమానం. ఒట్టి 'టీ' యేనా, లేక దానితో మాంచి స్వీట్సు, హాటు వగైరా... అవంటే నాకు బోల్డు ఇష్టం మనండీ అబ్బే! నా కోసం అవన్నీ సిద్ధం చెయ్యమని కాదు. అఫ్‌కోర్స్! నే కాదన్నా ఎలానూ మీ ఏర్పాట్లు మీరు చేయక మానరనకోండి" అన్నాడు శర్మ గమ్మత్తుగా చూస్తూ. అతనిలో ఎప్పటిలా మామూలు ఉత్సాహం కనిపిస్తోంది. ఉషారుగా ఉన్నాడు.

అతని మాటల తీరుకి లత నవ్వేసింది.

"ఏమో అనుకున్నా, మీకూ మాట లొస్తున్నాయే" అంది.

"సాహవాస దోషం" అన్నాడు శర్మ.

ఇద్దరూ నవ్వుకున్నారు.

* * *

ఆ ఆదివారం సాయంత్రం రానే వచ్చింది.

శర్మ లత చెప్పిన గుర్తుల ప్రకారం వాళ్ళింటికి వెళ్ళాడు.

శర్మ వెళ్ళేసరికి లత పిల్లలతో కలిసి నవ్వుతూ, నవ్విస్తూ వాళ్ళని ఆడిస్తోంది.

అతను గుమ్మంలో కాసేపలానే చూస్తూ నిలబడ్డాడు. ఇంతలో లత చూడనే చూసి, "ఓ! వచ్చేరా. రండి రండి" అంటూ నవ్వు ముఖంతో ఎదురొచ్చింది.

శర్మ లోపలి కొచ్చి లత జరిపిన కుర్చీలో కూర్చున్నాడు పిల్లల వంక చూస్తూ.

పిల్లలిద్దరూ అందంగా, ముద్దుగా ఉన్నారు. 'ఎవరా ఈ కొత్త వ్యక్తి' అన్నట్టున్నాయి వాళ్ళ చూపులు.

లత చిరునవ్వుతో "వీళ్ళిద్దరూ మా పిల్లలేనని మీకిపాటికి తెలిసిపోయే ఉంటుంది. అయినా ముఖ్యంగా ఎపుడూ ఇంట్లో ఉండేది వీళ్ళే కాబట్టి మీకు పరిచయం చేస్తాను మరి ఇది, 'వీడు బుజ్జిగాడు, ఇది చిన్న పాప' అంటూ చిన్నగా నవ్వింది.

## ది బ్రైన్

శర్మ వెంటనే "నమస్కారమండీ" అన్నాడు పిల్లలిద్దర్నీ ఉద్దేశించి.

లత పకపక నవ్వింది. "భలేవారండీ మీరు. ఇదేమిటి?" అంది ఇంకా నవ్వుతూనే.

శర్మ కూడా మెల్లిగా నవ్వుతూ "మరి పరిచయం చేసారుగా. నమస్తే చెప్పొద్దూ! పసివాళ్ళు వాళ్ళకెలానూ తెలియదవన్నీ. అన్నీ తెలిసీ, ఇలాటి మర్యాదలన్నీ పెట్టుకుని పాటించే పెద్దాళ్ళమే చెయ్యాలి ఏది చేసినా" అన్నాడు 'కామెంట్' చేస్తున్నట్టు.

లత నవ్వాపుకుంటూ, "ఆయమ్మా!" అంటూ లోపలికి పిలిచింది.

లోపల్నించి ఆయమ్మ రాగానే, "రోజా వెళ్ళే టైమయిందిగా — కాసేపు అలా పార్కుదాకా తీసుకెళ్ళి జాగ్రత్తగా తీసుకురా" అంది.

బుజ్జిగాడు అమ్మ దగ్గరగా వచ్చి, మెల్లిగా "మమ్మీ! నేనివాళ డాడీతోనే వెళతా. ఆయమ్మ వద్దు." అన్నాడు మారాంగా.

"డాడీ రాగానే నే చెప్పి పంపిస్తాగా. నువెళ్ళమ్మా. గుడ్ బాయ్‌వి కదూ" అంది లత.

"సరుంగా చెప్పాలి!"

"ఓ! అలాగే"

ఆయమ్మ పిల్లల్ని తీసుకుని వెళ్ళింది.

శర్మ — లతని ఓ తల్లిగా, కొత్తగా చూస్తున్నాడు.

లత శర్మని చూసి "ఒక్క క్షణం" అంటూ లోపలికెళ్ళింది.

శర్మ ఇంటిని పరిశీలనగా చూస్తూ కూర్చున్నాడు. ఇల్లు చిన్నదే. కాని పొందిగ్గా, నీట్‌గా ఉంది. ఇంతలో లత బయటికొచ్చి, లైట్ టిఫిన్ ఉన్న ప్లేటూ, చిక్కటి 'టీ' ఉన్న కప్పు - అతని ముందున్న టేబుల మీద పెడుతూ, "రాగానే పెడుతున్నారు, తినగానే పొమ్మనా — అనుకునేరు! 'డ్యూటీ ఈజ్ ఫస్ట్' అన్నారు కాబట్టి ముందీపని అయిపోతే, తర్వాత ఏవైనా చెప్పుకోవచ్చు కబుర్లు" అంది నవ్వుతూ.

"అరె! నిజంగానే చేసేరేమిటండీ—'టీ' ఒక్కటి చాలుగదా. ఈ మర్యాదలన్నీ ఏమిటండీ" అన్నాడు శర్మ మొహమాటంగా.

## గుడ్డి పువ్వు...?

నా గుండెను
ప్రేమ పుష్పంగా భావించి —
'ఎంత అందమైన పుష్పమైనా...
నూలుపోగు అండలేనిదే దండ
కానేర' దని;
నా పవిత్ర ప్రేమను -
ఆ పుష్పం ముందుంచా
'నేనెంత అందమైన పుష్పాన్నైనా—
నీ నూలుపోగులో దండకాలే'
నంది!

అంతే —
అంతటి నా పవిత్ర భావన —
అనంత వాయువులో కలిసి;
చివరికి నిర్జీవమై పోయింది!!

పి. ఎస్. రామచంద్రరావు

"ఈ మర్యాదలన్నీ ఏమిటండీ - మరీ ఇంత తక్కువగానా చేసేది, అంటారా నిజమేనండి!" అంది అతని మాటలే తిరిగి మరికొంత కలిపి చెపుతూ శర్మ చప్పన ప్లేటు చేతిలోకి తీసుకుని, లత ముఖంలోకి చూసి నవ్వి. "మీతో మాట్లాడటం కష్టమండి బాబూ. అన్నమా! ఇంతకీ మీకేది".

"నాకూ ఉంది మీరు కానివ్వండి" అంటూ లోపలికెళ్ళి తనకీ తెచ్చుకుని, అతనితోపాటు ఎదురుగా కూర్చుంది.

కాసేపటికి శర్మ 'టీ' తీసుకుంటూ "ఇవాళ ఆదివారమేకదా మీవార్ని పరిచయం చేస్తారనుకున్నా. వస్తారా ఇప్పుడు" అన్నాడు.

"బావుందండీ మీరు చెప్పేది. ఆదివారమేగా! ఎంతతేలిగ్గా అన్నారు వారం పాటూ కష్టపడిపోయాక వచ్చేది ఆదివారం. ఇవాళ కూడా ఇల్లూ, ఇల్లాలూ ఏమిటండీ. నాన్ సెన్స్. మావారేమన్నా కల్చర్ లెస్ మాన్ అనుకున్నారా" అంది లత తమాషాగా నవ్వేస్తూ.

శర్మ ఆశ్చర్యంగా లత కళ్ళలోకి చూసాడు. నవ్వుతున్న ఆ కళ్ళ వెనుక కనీ కనిపించని నిట్టూర్పు ఉంది.

లత ఆ 'టాపిక్' మార్చేస్తూ "బయట హాయిగా ఉంటుంది కాసేపలా పైకి వెళ్దాం

రండి" అంటూ లేచింది- తనూ 'టీ'తీసు కోవటం అయ్యాక

ఇద్దరూ మెట్లెక్కి డాబా పైకి వచ్చారు. పరిసరాలన్నీ స్పష్టంగా కన్పిస్తున్నాయి. పౌర్ణమి తర్వాతి రోజు కాబట్టి వెన్నెల ఆహ్లాదకరంగా అనిపిస్తోంది. ఆకాశంలో ఒకటీ అరా చుక్కలు ఇంకా అప్పుడే కొద్ది కొద్దిగా తొంగి చూస్తున్నాయి

ఇంటికి కొద్ది దూరంలో ఉన్న రైల్వే లైనుమీద ట్రెయిన్ ఒకటి అస్పష్టంగా కనపడుతూంది

లత మౌనంగా అటే చూస్తూ నిలబడింది. శర్మ కూడా లత చూస్తున్న వేపే తనూ దృష్టి నిలిపాడు.

పట్టాలమీదుగా రైలు, చూస్తుండగానే దాటి పోయింది.

"మనిషికో రకం పిచ్చి అన్నట్టు—నాకు రోజూ ఇలా, ఇక్కడే నిలబడి దూరంగా అలా వెళుతోన్న ట్రెయిన్ని చూడటం అంటే ఎంత ఇష్టమో!" అంది లత హఠాత్తుగా.

శర్మ చిత్రంగా చూశాడు.

లత నవ్వేస్తూ, "నిజమండీ! ఏరోజైనా మిస్సయ్యానంటే ఇంక ఆ రోజంతా ఏదీ తోచనట్టే ఉంటుంది ఎందుకోగాని" అంది

శర్మకి నవ్వొచ్చింది "మంచి హాబీ" అన్నాడు ఆమె వంక చూస్తూ.

లత దూరంగా ఖాళీగా కనపడుతూన్న రైలు పట్టాలవంక చూస్తూనే ఉంది ఇంకా.

"ఏమిటండీ లతగారూ! మీరివాళ ఆ అపురూప దృశ్యాన్ని వదిలి రారా ఇంక" అన్నాడు శర్మ నవ్వుతూనే.

"నిజమేనండీ! వింత చూసినా అదేమిటో ఏరోజు కారోజు అపురూపంగా, ఆశ్చర్యంగానే ఉంటుంది నాకు నా ఆశ్చర్యం అంతా దేనికంటే— ఇన్నాళ్ళుగా చూస్తూనే ఉన్నానా, అవి రెండు విడ్డటినంచో అలా స్నేహంగా ప్రక్క ప్రక్కనే ఉన్నాయి కదా. ఎక్కడో కనీసం ఓ పాయింట్ దగ్గరయినా కలిసిపోయి కనపడవేంటా- అని! ఏ రోజూ వాటిని ఇలాగే సమాంతరంగానే చూడాల్సి వస్తోందికదా!" అంది లత విచారంగా ముఖం పెట్టి.

శర్మ విరగబడి నవ్వాడు.

లత 'ఎందుకు నవ్వుతారు' అన్నట్టు చూసింది.

శర్మ అతి కష్టంమీద నవ్వాపుకుంటూ "రైలు పట్టాలేమిటి? కలిసి కనబడటం ఏమిటి?" అని మళ్ళీ నవ్వి "అవేమన్నా సినిమా హీరో, హీరోయిన్సా! కాస్త స్నేహం అనగానే ఆనక ప్రేమించేసి, డ్యూయెట్స్ పాడుతూ కలిసి కనిపించటానికి," అన్నాడు ఇంకా నవ్వుతూనే

"అదేం మాట! హీరో హీరోయిన్స్కే గాని వీటికి లేదా హక్కు"

"ఏమిటీ! మీరివాళ ఇలా మాట్లాడుతున్నారు" అంటూ నవ్వుతూ లత ముఖంలోకి చూశాడు

లత మాత్రం నవ్వులేకుండా మామూలుగా చూస్తోంది

శర్మకి మాత్రం లోలోపల ఇంకా నవ్వు ఆగటం లేదు.

"సరే మీ సిద్ధాంతం ప్రకారం దగ్గరగా కలిసాయే అనుకోండి మరి! ట్రెయిన్స్ను వాటి మీదుగా సురక్షితంగా తీసుకు వెళ్ళవలసిన బరువు బాధ్యతలు వాటికున్నాయి గదా ఇక రైలు పట్టాలుగా వాటి ఉనికే అనవసరం అన్నమాట. ఇలా అయితే వాటి మీద నడిచే ట్రెయిన్స్లాగే, మీ అండ్ ప్రగల్భ బోల్తా కొట్టాల్సిందే నండోయ్!"

శర్మ మాటలకి హఠాత్తుగా లత గట్టిగా నవ్వుతూ "హియర్, హియర్" అంటూ చప్పట్లు కొట్టింది.

శర్మ అర్థం కానట్టు వింతగా చూశాడు లతని.

కాసేపటికి లత నవ్వాపుకుని అన్నాడంది, "ఇప్పుడు ఏమనిపిస్తోందో చెప్పనా! మీరు కోపం తెచ్చుకోనంటే నాదో చిన్న ప్రశ్న- వాటి స్థానంలో మనమే, అంటే- మీరూ, నేనే ఉన్నామనుకోండి, మన పరిస్థితి అంతే అనుకోవచ్చా?"

శర్మ—వీపుమీద ఎవరో ఛెళ్ళున చరిచినట్టు ఉలికిపడి చూశాడు. ఆమె తనని ఎక్కడికి 'డ్రైవ్' చేసిందో ఇప్పటికి తెలిసి, ఆమె తెలివికి ముగ్ధుడవుతూ అభిమానంగా చూశాడు

లత మళ్ళీ తనే అంది "మనకీ కొన్ని బరువు బాధ్యతలున్నాయి. వాటిని మరిచిపోయి, మన మధ్య పెరిగిన స్నేహానికి మరో రూపం ఇవ్వటానికి మనం ప్రయత్నిస్తే, 'మనిషి'గా మన ఉనికే అనవసరమే నైతికంగా, ఉన్నతంగా మనం మనగలిగేలేనప్పుడు భౌతికంగా ప్రగతి కరంగా మనం వెనక్కి పడుతున్నాం మాట!" అని ఆగి "నా మనసంతా మీ కివాళ చెబుతాను మీరంటే నాకూ ఎంతో ఇష్టం ఒక స్నేహితుడిగా. మన మధ్య ఎలాంటి అభిమానమయినా అది స్నేహ భావంగానే పెరగాలి. తప్పదు. ఎందుకో మీకూ తెలుసు. మన చుట్టూ ఉన్న బాధ్యతలు- నిజానికవి మనం దాటి పోలేని ఓ పరిధి లాంటివి.

నా విషయమే తీసుకుందాం. నేనొక వివాహితని అంతకంటే ముఖ్యం నేను తల్లిని. వివాహ జీవితంలో నాకెన్నో లోటుపాట్లున్నా, అసంతృప్తి ఉన్నా కేవలం ఆ





# వంటలు

## ద్రాక్ష హల్వా

కావల్సినవి :– ద్రాక్ష – అరకేజీ, బియ్యం – అరకేజీ, పాలకోవ పొడి – టేబుల్ స్పూను, జీడిపప్పు – 100 గ్రా, పంచదార అరకెజీ, నెయ్యి – పావు కేజీ.

బియ్యాన్ని నానబెట్టి రుబ్బుకోవాలి. ద్రాక్షను, లోపల గింజలు లేకుండా తీసివేసి గ్లాసెడు నీటిలో వేసి, బాగా ఉడికించాలి. చల్లారాక, ఉడికించిన ద్రాక్షను గట్టిగా పిసికి, సన్నని బట్టతో వడగట్టి రసాన్ని తీసి, బియ్యం రుబ్బులో కలపాలి. పంచదార పాకం పట్టి యిందులో ద్రాక్ష, బియ్యం మిశ్రమాన్ని బాగా కలియబెడుతూ, నెయ్యిని వెయ్యాలి. ఏమాత్రం అడుగంటు పెట్టరాదు. వేడిలోంచి దించేముందు కొంచెం నెయ్యివేసి, అందులో ఈ పాకాన్ని సమమట్టంగా పరచి, పాలకోవ పొడి, జీడిపప్పును అద్దాలి. బాగా చల్లారాక, మనకు నచ్చే సైజులో కట్ చేసికొని తింటే, రుచికరంగా వుంటుంది.

— కె. సీతాదేవి.

## పనసపొట్టు వడలు

కావలసిన వస్తువులు :– పావు కేజీ పనసపొట్టు, 2 బంగాళాదుంపలు, 2 ఉల్లిపాయలు, 3 టేబుల్ స్పూన్ల సెనగపిండి, తగినంత పచ్చిమిర్చి, కొత్తిమీర, ఉప్పు, వేయించటానికి నూనె

తయారు చేయు విధము :– పనసపొట్టును ఉడికించి వార్చి పెట్టుకోవాలి బంగాళాదుంపలు ఉడికించాలి. ఉల్లిపాయలు కొత్తిమీర, పచ్చిమిర్చి సన్నగా తరగాలి. ఈ తరిగిన ముక్కలు ఉడికించిన బంగాళా దుంపలు మెత్తగా చేసి అవీ, పనసపొట్టు తగినంత ఉప్పు వేసి నూనెలో కలపాలి. తరువాత బాణలిలో నూనె కాగాక ఈ మిశ్రమాన్ని వడల కింద తట్టి వేయించాలి. ఈ వడలు మధ్యాహ్నం టిఫిను గా బాగుంటాయి. క్రొత్త రకం టిఫినులు చేయాలనుకునే వారికి ఇదొక మంచి వెరైటీ టిఫిన్.

## పనసపొట్టుతో కోఫ్తా

కావలసిన వస్తువులు :– పావు కేజీ పనసపొట్టు, 4 టమోటాలు, 2 ఉల్లిపాయలు, 2 బంగాళాదుంపలు, 3 టేబుల్ స్పూన్ల సెనగపిండి, తగినంత అల్లం, వెల్లుల్లి ఉల్లి నూరిన మసాలా ముద్ద.

తయారు చేయు విధం :– పై విధంగానే పనసపొట్టు వడల కోసం కలిపిన విధంగా కలపాలి. అందులో అల్లం, వెల్లుల్లి ముద్దను కలుపుకుని కొద్దిగా కోలగా ఉండే షేపులో వేయించుకోవాలి. ఈ వడలు తీసి ఓ ప్రక్కగా ఉంచుకోవాలి.

బాణలిలో ఆవాలు, జీలకర్ర తాలింపు వేసి ఉల్లిపాయలు, కొద్దిగా మసాలా ముద్ద వేసి ఎర్రగా వేయించాలి. తరువాత ఎర్రని టమోటోలు తరిగి అవి కూడా వేయించి తగినంత నీరు పొయ్యాలి. పులుపు బాగా కావలసిన కొద్దిగా చింతపండు రసం వేసుకోవచ్చు. ఈ రసం బాగ ఉడికాక వేగించిన వడలు వేసి ఒక పొంగు ఉడికించి దించుకోవాలి. ఇది పరోటాలలోకి, పుల్కాలకు వేడిగా వడ్డించుకుంటే చాలా రుచిగా ఉంటుంది.

— జె. ఎస్. రమ

## సగ్గుబియ్యం చట్నీ

కావలసిన వస్తువులు :– సగ్గుబియ్యం 100 గ్రా. పెరుగు పావుకేజి, ఆవాలు 50 గ్రా. నూనె 50 గ్రా. పచ్చిమిర్చి 50 గ్రా. ఉప్పు తగినంత.

తయారుచేయు విధానం :– ముందుగా సగ్గుబియ్యం శుభ్రం చేసి, కొంచెం నీరు పోసి మెత్తగా ఉడకబెట్టవలెను. తర్వాత పచ్చిమిర్చి తరుక్కోవాలి. ఆవాలు, తరిగిన పచ్చిమిర్చి నూనెలో వేయించాలి. పిమ్మట పెరుగునికొంచెం చిక్కగారుద్దుకుని, ఉడికిన సగ్గుబియ్యం, ఉప్పు, ఆవాలు, పచ్చిమిర్చి మొత్తం అన్నీ అందులో కలపవలెను. యిది కొబ్బరి పచ్చడిలా వుంటుంది.

— ప్రభా మల్లికాంబ

---

ఇవ్వ కారణంగా— ఒక తల్లిగా బాధ్యతల నుండి దాటిపోలేని పరిధి నాది!

ఇలాగే నాకున్నా మీకూ ఓ పరిధి ఉంటూఉంది. మీరు అవివాహితులై ఉండొచ్చు. స్వేచ్ఛ ఉండి ఉండొచ్చు. కాని సంఘంలో ఒక వ్యక్తిగా, నైతిక విలువల పరంగా మీకూ ఉన్న బాధ్యతల మాట ఏమిటి? బహుశా అదేనేమో మీ చుట్టూ ఉన్న పరిధి

నే ననుకునే స్నేహం—

మనం, మన ఆదర్శాల్ని స్థిరంగా ఉంచేవే మన బాధ్యతల హద్దులు సాగి, లక్ష్యాన్ని చేరుతుందని నమ్ముతున్నాను. మీరూ, నేనూ సమాంతర రేఖలం అన్నమాట! అప్పటికీ మన మధ్య ఉండవలసింది స్నేహమే!!"

శర్మ విచిత్రమైన అనుభూతితో

## ది బ్రైన్

మౌనంగా చూస్తున్నాడు అతనికి లత ఒక మహోన్నత వ్యక్తిలా కనపడుతూంది.

అతని కళ్ళలోని ఆర్ద్రతను చూస్తూ, మృదువుగా అంది లత. "నాకు తెలుసు అర్థం చేసుకోగల మంచి మనసు మీది. మన మధ్య ఇంతగా పెరిగిన స్నేహాన్ని చూసుకుని మనం గర్వపడాలి, సంతోషపడాలి. అంతేకాని అది మన మధ్య సమస్యలనీ, బాధలనీ తెచ్చి పెట్టకూడదు. మనస్ఫూర్తిగా నేను కోరేది ఇదే" అంది.

చుట్టూ చీకట్లు ముసురుతున్నాయ్. నల్లటి ఆకాశంలో చుక్కలు అప్పుడొచ్చాయో గాని చాలావే ఉన్నాయ్. చీకటి వచ్చాకే వాటి ఆసలైన అందం బయట పడినట్టు ఉజ్జ్వలమైన కాంతితో ప్రకాశిస్తున్నాయవి!

శర్మ ప్రశాంతమైన మనసుతో లతకి దగ్గరగా వచ్చాడు. ఆమె చేతిని తనచేతిలోకి తీసుకుని స్నేహపూర్వకంగా ఒకేఒక సారి నొక్కి, గబగబా మెట్లుదిగి వచ్చేశాడు.

దూరంగా ఎక్కడో రైలుకూత ఇద్దరికీ వినిపించింది.

* * *

నరిగ్గా నాలుగు వారాల తరువాత హఠాత్తుగా శర్మ పెళ్ళి శుభలేఖలు ఆఫీసులో అందరినీ పలకరించాయి.

అయితే శర్మ ప్రత్యేకించి, ముందుగా ఓ వ్యక్తికి ఇచ్చాకనే, అవి మిగతా అందరికీ అందాయి.

ఆ వ్యక్తి పేరు 'లత'!!